డిజిపిని కలసిన ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరుకు విచ్చేసిన రాష్ట్ర జైళ్లశాఖ డిజిపి అంజనీ కుమార్‌ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ రాజశేఖర్‌రాజు గురువారం మర్యాదపూరక్వంగా కలసి స్వాగతం పలికారు. మీ శారీరక దారుఢ్యం చూసి ఆనందంగా ఉంది, అలాగే కొనసాగించండి అంటూ ఆడిషల్ ఎస్పీ రాజశేఖర్‌రాజును ప్రశంసించారు.

డిజిపి అంజనీ కుమార్‌తో ఎస్పీ తుషార్ డూడి

స్థానిక సమరానికి సన్నద్ధం

- అభ్యర్థులవేటలో రాజకీయ పార్టీలు
- అవకాశం కోసం వేచి చూస్తున్న ఆశావహులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

స్థానిక సమరానికి రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. అభ్యర్థుల వేటలో పడ్డాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేసిన వారు, స్థానికంగా ప్రజాబలం, ఆర్థిక బలం కలిగిన వ్యక్తులను బరిలో నిలిపేందుకు ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో అధికార కూటమి పార్టీలు, వైసిపి, కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టిపెట్టాయి. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నియోజవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ, ప్రజాసంఘాల నాయకత్వాలను ప్రకటిస్తోంది, అలాగే వైసిపి పూర్తిస్థాయిలో నియోజకవర్గ బాధ్యులను ప్రకటించనప్పటికీ ఇన్‌ఛార్జుల ద్వారా జిల్లా పరిషత్, మండల, గ్రామాల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుగా పాల్గొంటున్న వ్యక్తుల జాబితాలను సిద్ధం చేస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో బరిలో నిలిపేందుకు అధికార పార్టీనికి ఎదుర్కొనే ఆర్థిక బలం ఉన్న వ్యక్తులను గుర్తించే పనిలో పడింది.

ప్రస్తుతం 32 మండలాలతో ఉన్న చిత్తూరు జిల్లా విభజన తరువాత 22 మండలాలకు పరిమితం అయ్యే అవకాశం లేకపోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే మార్చిలోగా జరపకుంటే ప్రస్తుతం ఉన్న జిల్లా పరిధిలోని 32 మండలాల్లో 32 జెడ్పిటీసీ స్థానాలు, 32 మండల పరిషత్, 697 గ్రామపంచాయితీల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమిని చవిచూసిన వైసిపి స్థానిక సంస్థల్లో పట్టుబిగించాలనే కసితో అభ్యర్థులను బరిలో నిలిపే ప్రయత్నం చేస్తోంది. ఇందు కోసం అధికారంలో ఉన్న సమయంలో పార్టీని అండతో ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తులను జెడ్పిటీసీ, ఎంపిటీసి, మున్సిపాలిటీల్లో కౌన్సిలర్, కార్పొరేటర్‌లు బరిలో దింపేందకు అన్వేషిస్తోంది.

జిల్లాలో చిత్తూరు కార్పొరేషన్‌లో ముగ్గురు టిడిపి, ఒక్క స్వతంత్ర అభ్యర్థి మినహా 46 మంది కార్పొరేటర్లు వైసిపి నుండీ విజయం సాధించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు అనేక మంది కార్పొరేటర్లు టిడిపి కండువా కప్పుకోవడంతో వైసిపి కార్పొరేటర్లు 12 మంది మాత్రమే మిగిలారు. జెడ్పిటీసీ విషయానికి వస్తే 32 మంది వైసిపి జెడ్‌పిటిసిలు ఉన్నారు. ఎంపిటీలు నలుగురు మాత్రమే టిడిపి, మిలిగిన వారు అందరూ వైసిపినే. జిల్లాలోని 697 గ్రామ పంచాయతీల్లో 90శాతం సర్పంచులు వైసిపి నుండీ విజయం సాధించిన వారే అయినా తెలుగుదేశం అధికారంలోకి వచ్చాకా కొందరు పార్టీ మారి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.

జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, నాలుగు రెవెన్యూ డివిజన్లు, 32 జెడ్‌పి స్థానాలు, 697 గ్రామ పంచాయతీలు, 822 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 18.65 లక్షల జనాభా, ఇందులో పురుషులు 9.40 లక్షలు, (5019 శాతం) స్త్రీలు 9.33 లక్షలు (49.81 శాతం) గ్రామీణ జనాభా 15.04 లక్షలు (80.30 శాతం) అర్బన్ జనాభా 3.85లక్షలు (19.70 శాతం) ఇందులో ఎస్సీలు 3.94 లక్షలు (21.10 శాతం) ఎస్టీలు 0.52 (2.80 శాతం) ఉన్నారు. సంక్షేమ పథకాలే ప్రధాన అస్త్రంగా కూటమి పార్టీలు, ప్రభుత్వ వైఫల్యాలను జనంలో ప్రచారం అస్త్రంగా వైసిపి ప్రచారంలో నిలువనున్నాయి. స్థానిక సంస్థలో ఎలాగైనా అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని అధికార కూటమి పార్టీలు యత్నిస్తుండగా అసెంబ్లీ ఎన్నికల్లో పోయిన పరువును దక్కించుకొనేందుకు వైసిపి పావులు కదుపుతోంది.

ఏనుగు దాడిలో రైతు మృతి

- రాగి పంటకు కాపులాగా ఉన్న రైతును తొక్కి చంపిన ఒంటరి ఏనుగు
- మృతుడు కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా
- ఏనుగుల దాడుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు: డీఎఫ్ఓ

మృతుడు కిట్టప్ప (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి- కుప్పం: అడవి పందుల నుండి రాగి పంటను కాపాడుకునేందుకు కాపలాగా ఉన్న రైతుపై ఒంటరి ఏనుగు దాడి చేసి హతమార్చిన విషాద ఘటన గురువారం చిత్తూరు జిల్లా కుప్పంలో చోటుచేసుకుంది. కుప్పం మండలం కూర్మాయిపల్లి సమీపంలోని మల్లకుంట వద్ద గురువారం వేకువ జామున అటవీ ప్రాంతం నుండి ఆహారం కోసం వచ్చిన ఒంటరి ఏనుగు రాగి చేనులో చిన్న గుడిసె వేసుకొని కాపలాగా ఉన్న రైతు కిట్టప్ప (65)పై దాడిచేసి చంపింది. కిట్టప్ప రాగి చేను మధ్యలో చిన్నపాటి గుడిసె వేసుకొని రాత్రి పంటకు కాపులాగా పడుకుని ఉండగా వేకువజామున 3గంటల ప్రాంతంలో వచ్చిన ఒంటరి ఏనుగు పూరిగుడిసెపై దాడి చేసి అందులో ఉన్న కిట్టప్పను తొక్కి చంపింది. అడవి పందుల నుండి పంటను కాపాడుకునేందుకు కాపలాగా ఉన్న రైతు కిట్టప్ప ఏనుగు దాడిలో ప్రాణాలు వదలడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కుప్పం పోలీసులు కేసు నమోదు చేసి కిట్టప్ప మృతదేహానికి కుప్పం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. విషయం తెలుసుకున్న ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం టిడిపి నేతలతో వెళ్లి ఏరియా ఆసుపత్రిలో మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

సంఘటనా స్థలంలో కిట్టప్ప మృతదేహం

మృతుడి కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా

ఏనుగు దాడిలో మృతి చెందిన కిట్టప్ప కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.10లక్షలు నష్టపరిహారం అందివ్వనున్నట్లు చిత్తూరు ఇన్చార్జి డిఎఫ్ఓ శ్రీనివాసులు, కుప్పం ఎఫ్‌ఆర్‌వో జయశంకర్ తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఏనుగుల దాడులను నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని డిఎఫ్ఓ తెలిపారు. తమిళనాడు నుండి వచ్చిన ఏనుగుల మంద నుండి విడిపోయిన ఒంటరి ఏనుగు దాడులకు పాల్పడుతోందని ఇదే ఏనుగు నెలరోజుల క్రితం తమిళనాడు రాష్ట్రం ఖాళీ కోయిల్ వద్ద ఓ మహిళపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు అధికారులు తెలిపారు.

మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ

ఏనుగు దాడిలో మృతి చెందిన కిట్టప్ప భౌతికకాయానికి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రభుత్వం తరపున రూ.5లక్షల చెక్కును మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు. త్వరలోనే మరో ఐదు లక్షల రూపాయలను అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఏనుగుల దాడుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఇదే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగుచర్యలు తీసుకుంటామన్నారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మృతుడి కుటుంబాన్ని చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

మామిడి రైతులకు బకాయిలు చెల్లించకుంటే

కలెక్టరేట్ ముట్టడి..

మామిడి రైతుల సమస్యలపై చర్చిస్తున్న జిల్లా కార్యవర్గం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్థానిక ఎస్టీయు కార్యాలయంలో మామిడి రైతుల సంఘం కార్యవర్గ సమావేశం గురువారం అధ్యక్షులు మునీశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షులు, కార్యదర్శి బంగారు మురళి మాట్లాడుతూ మామిడి రైతులకు గుజ్జు పరిశ్రమలు రూ.8ల చొప్పున చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలా చర్యలు తీసుకోని పక్షంలో డిసెంబర్ నెలలో చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతు సంఘం ఆధ్వర్యంలో వేలాది మంది మామిడి రైతులతో ముట్టడిస్తామని సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలని లెక్కచేయని గుజ్జు పరిశ్రమలపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం 40వేల మంది మామిడి రైతుల పక్షమా లేక 40 గుజ్జు పరిశ్రమల పక్షమా తేల్చుకోవాలన్నారు. మామిడి గుజ్జు పరిశ్రమల యాజమాన్యం ప్రభుత్వాన్ని పక్కదారి పట్టిస్తున్నారని, రైతులకు అందాల్సిన గిట్టుబాటు ధర దొంగల పరమవుతోందని ఆరోపించారు. జిల్లా నాయకులు హేమలత, సంజీవరెడ్డి, మునిరత్నం నాయుడు, ఉమాపతి నాయుడు, బెల్లంకొండ శ్రీనివాసులు, భారతమ్మ, మోహన్‌రెడ్డి, సందీప్, జయదేవయ్య, చంగల్రాయ రెడ్డి, వెంకటాచలం నాయుడు, త్యాగరాజు రెడ్డి పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



సిఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న ఎంపి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిట పెన్నిధిగా నిలుస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. పేదలకు చేయూతనివ్వడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. పార్లమెంటు కార్యాలయంలో గురువారం సుమారు 18మంది బాధితులకు రూ.10,89,041ల చెక్కులను ఎంపి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు పార్లమెంటు పరిధిలో ఇప్పటికే ఎంతోమంది ఆప్తులకు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తోడ్పాటునందించడం జరిగిందన్నారు. తాజాగా సుమారు 18మంది బాధితులకు చెక్కులను అందించడం జరిగిందన్నారు.

వైసీపీది అసత్య ప్రచారం: ఎమ్మెల్యే గురజాల

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మెడికల్ కాలేజీ నిర్మాణం, మెడికల్ సీట్ల విషయంలో నాటి వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన విధానంలో వెళ్తే పది కాలేజీలు అందుబాటులోకి రావాలంటేనే 15 సంవత్సరాల సమయం పడుతుందని, అదే కూటమి ప్రభుత్వం ప్రకటించిన పీపీపీ విధానంలో అయితే రెండేళ్లలోనే 10 మెడికల్ కాలేజీలో అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యార్థులకు 220 మెడికల్ సీట్లు, ఇందులో 110 సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు అదనంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు అందుబాటులోకి తేవాలని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తుంటే.. వైసీపీ నాయకులు అబద్ధపు ప్రచారాలతో, కుట్రపూరితంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని పేర్కొన్నారు. స్వార్థ రాజకీయాల కోసం వైసిపి చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ధర వింటే.. గుండె దడే..

- భారంగా మారిన కూరగాయలు
- బెంబేలెత్తిస్తున్న ఆకుకూరలు
- టమోటా ధరలకు రెక్కలు

ప్రజాశక్తి- పూతలపట్టు: ప్రస్తుతం కూరగాయల ధరలు మండిపోతున్నాయి. నెల రోజులతో పోలిస్తే కొన్ని రకాల కూరగాయల ధరలు రెట్టింపు అయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట దెబ్బతినడం.. దిగుబడి తక్కువగా రావడంతో కూరగాయలు, ఆకుకూరలకు డిమాండ్ అధికం కావడం వల్లే ఈ పరిస్థితి నెలకొందని రైతులు, వ్యాపారులు అంటున్నారు. ముఖ్యంగా దొండ, బీర, వంగ, పెద్ద చిక్కుళ్ళు, గోరు చిక్కుళ్ళు, క్యారెట్ ధరలు అధికంగా పెరిగాయి. వర్షాలతో పూత, పిందే రాలిపోయి పంట దిగుబడి తగ్గిపోవడం ధరలపై ప్రభావం చూపుతోంది. గతంలో కిలో చొప్పున తీసుకెళ్లే వారు ప్రస్తుతం ధరలకు భయపడి అరకిలోతేనే సర్దుకోవాల్సిన పరిస్థితి. మండుతున్న ధరలకు భయపడి చాలావరకు గ్రామీణ ప్రాంతాల ప్రజలు వారపు సంతలు, మార్కెట్లకు రావడమే మానేశారు. దీంతో వారపు సంతలు సైతం పూర్తిగా బోసుపోతున్నాయి.

టమోటా ధరలకు రెక్కలు

సాధారణంగా టమోటా సాగు చిత్తూరు జిల్లాలోనే అధికంగా సాగు అవుతుంది. ఇక్కడ నుంచే ఇతర జిల్లాలకు టమోటా ఎగుమతి అవుతుంది. తుపాను కారణంగా టమోటా పంట కూడా దెబ్బతినడంతో టమోటా ధరలు కూడా మండుతున్నాయి. కిలో రూ.30 నుంచి రూ.40ల వరకు పలుకుతోంది. కనీసం టమోటా ధరలైన తక్కువగా ఉంటే మధ్య తరగతి ప్రజలు వీటితో సర్దుకునే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

బెంబేలెత్తిస్తున్న ఆకుకూరలు

గతంలో ఎన్నడు లేని విధంగా ఆకుకూరల ధరలు సైతం బెంబెల్లితిస్తున్నాయి. కట్ట ఆకు కూరకు గత 15 రోజుల క్రితం రూ.10 ఉండగా.. ప్రస్తుతం రూ.30లు పలుకుతుంది. దీంతో కూరాకు ధరలు ప్రజలను ముట్టనివ్వడం లేదు. ప్రస్తుత ధరలతో సామాన్య ప్రజలకు ముద్ద దిగడం భారంగా మారింది.

ధరలు ఇలా..

మండలంలో కిలో కూరగాయల ధరలు ఇలా పలుకుతున్నాయి. వంకాయలు రూ.80 దొండకాయ రూ.80, బీర రూ.80, గోరుచిక్కుడు రూ.80 క్యారెట్ రూ.100 బెండ రూ.80, దోస రూ.60, స్వర కాయ రూ.70. ఇక చిన్నపాటి కూరాకు కట్ట చేతికి తీసుకుంటే రూ.40లు ఇవ్వాల్సిందే. వారపు సంతకు రూ.500లు తీసుకెళ్తే నాలుగు రకాల కూరగాయలు కూడా రావడం లేదు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి- శాంతిపురం : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్టు శాంతిపురం శాఖ గ్రంథాలయ అధికారిని సుభాషిణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలపరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ అంశాలలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రంథాలయాల అవశ్యకత, గ్రంథాలయాల్లో వసతుల కల్పన, ప్రజల్లో పఠనాసక్తి పెంచడం వారోత్సవాల ముఖ్యఉద్దేశమన్నారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

పలమనేరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో 14 నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం కానున్నాయని స్థానిక గ్రంథాలయ అధికారి హేమకుమార్ తెలిపారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, గ్రంథాల ఉద్యమ పితామహులను స్మరించుకోవడం, కవి సమ్మేళనం. విద్యార్థులు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, మహిళా దినోత్సవం, డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బంగారుపాళ్యం: నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జరుగునని గ్రంథాలయ అధికారి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలల దినోత్సవం, పుస్తకప్రదర్శన, గ్రంథాల ఉద్యమ పితామహులను స్మరించుకోవడం, కవి సమ్మేళనం, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, మహిళా దినోత్సవం, డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన పెంపొందించుకుని విజ్ఞానవంతులుగా తయారు కావాలన్నారు.

గ్రామ సింహాల స్వైర విహారం

ప్రజాశక్తి- విజయపురం (నగరి)

నగరి మున్సిపాలిటీ కొత్త తల్లారి వీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. గ్రామ సింహాలు స్వైర విహారం చేస్తూ.. ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారుతున్నాయి. విశ్వాసానికి కేరాఫ్‌గా అడ్రస్‌గా నిలిచే కుక్కలు ఇప్పుడు దాడులకు కేరాఫ్‌గా మారుతున్నాయి.

నగరి నియోజకవర్గంలోని విజయపురం మండలంలోని గ్రామపంచాయతీ గ్రామంలోనీ వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. విశ్వాసానికి మారుపేరుగా చెప్పుకునే కుక్కలు మనుషులపై దాడులకు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గుంపుగా ఉన్న కుక్కలను తరిమికొట్టడానికి ప్రజలు భయపడుతున్నారు. రాత్రిపూట బయటికి రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు ఇంటి నుండి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. పిల్లలు పాఠశాలలకు పంపాలన్నా భయం భయంగా వెళ్తున్నారు. వీధి కుక్కల నియంత్రణకు, వాటి నుంచి వచ్చే వ్యాధుల గురించి అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, వాహనదారులే లక్ష్యంగా దాడులకు దిగుతున్నాయని, దీనితో గ్రామవాసులు భయాందోళనకు గురవుతున్నారు.

కుక్కల బెడద ఉందని మున్సిపాలిటీ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా స్పందించకపోవడం వల్లే ఇప్పుడిలా జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. కుక్కల సంఖ్య పెరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడంలేదని విమర్శలు వస్తున్నాయి.

లెప్రసీ సర్వేపై డాక్టర్లకు శిక్షణ

మాట్లాడుతున్న డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుధారాణి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 17వ తేదీ నుండి నవంబర్ 30వ తేదీ వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి.సుధారాణి, జిల్లా కుష్టు ఎయిడ్స్ టీబీ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ శిక్షణ తీసుకున్న తర్వాత డాక్టర్లు వారి పిహెచ్‌సిలోని పారా మెడికల్ సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. అలాగే జిల్లాలోని ఆశ, మగ వాలంటీర్లు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వారి వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారి తెలిపి పరీక్ష చేయించి చికిత్సను అందించాలన్నారు. దీనికోసం వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ వ్యాధి చికిత్స కారణాలు నివారణ చర్యలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. డాక్టర్ వెంకటప్రసాద్ మాట్లాడుతూ మచ్చలను అశ్రద్ధ చేయకుండా పూర్తిగా పరీక్ష చేయాలన్నారు. ఇందుకోసమే ఆడవాళ్లను ఆశ వర్కర్లు, మగవాళ్ళను మేల్ వాలంటీర్లు పరీక్ష చేస్తారని తెలిపారు.

16న ఏపీ ఎన్‌జీవో సంఘం ఎన్నికలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 16వ తేదీన జిల్లాలోని తాలూకాల ఏపీ ఎన్‌జీవో నాయకత్వాన్ని ఎన్నుకొనేందుకు చిత్తూరులోని ఎన్‌జీవో కార్యాలయంలో ఎన్నిక ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఎన్‌జీవో జిల్లా అద్యక్షులు కెవి.రాఘవులు గురువారం ఒక ప్రకటలో తెలిపారు. ఎన్నికల అధికాగా మురళీమోహన్ వ్యవహరిస్తారని తెలిపారు. చిత్తూరు తాలూకా కేంద్రాలు జీడి.నెల్లూరు, పెనుమూరు, పూతలపట్టు, గుడిపాల మండలంలో పనిచేయుచున్న ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు అందరూ పాల్గొని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని కోరారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఎంపీపీ ఎం.రెడ్డప్ప అధికారులతో వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో వర్షాకాలం కారణంగా పేదల ఇళ్ల పరిస్థితి, వీధిలైట్లు, రోడ్లు వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇల్లు లేని పేదలకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న కొత్త గృహాల పథకంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల అధికారులను ఆదేశించారు. లక్కనపల్లి పంచాయతీపరిధిలోని శెట్టిపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన 33మందికి గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయగా, ప్రస్తుతం వాటిని రద్దు చేస్తున్నారని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారని, ఈ విషయాన్ని సర్వసభ సమావేశంలో గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శెట్టిపల్లి గ్రామస్తులు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. దీనిపై ఎంపీడీవో చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో పంపిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త గృహం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సర్వసభ సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ రెడ్డప్ప

'బృందావన్'లో బాలల దినోత్సవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భారత ప్రథమ ప్రధాని నెహ్రూ పుట్టిన రోజున నిర్వహించే బాలల దినోత్సవాన్ని గురువారం బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపకులు శైలజ కుమారి విద్యార్థులకు బాలల దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలు అనేక రకాలైన వివిధ మొక్కల వేషధారణలో వచ్చి మొక్కల పెంపకం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ చక్కని నృత్యాలు, పాటలతో అలరించారు. 'చెట్టు లేదంటే జీవం లేదు' 'చెట్లే ప్రాణికోటికి జీవనాధారం' అనే నినాదాలతో పాఠశాల ఆవరణం నుంచి గాంధీబొమ్మ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో

కార్తీక వన మహోత్సవం

ప్రజాశక్తి- సోమల: మండలంలోని మల్లేశ్వరపురం ఆలయం వద్ద అటవీ అధికారుల ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. చారాల సెక్షన్ ఎఫ్ఎస్ఓ టి.బాలసుబ్రమణ్యం ఆలయం వద్ద మొక్కను నాటి రైతులకు మొక్కలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని వృక్షాలు విరివిగా పెంచితే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని రైతులు తమ పొలాల వద్ద భారీగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. ఎఫ్‌బిఓఎంఎం ఈస్ట్ రాధమ్మ మాట్లాడుతూ ఆలయాల వద్ద కార్తీక వనమహోత్సవాన్ని నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశానుసారం మల్లేశ్వరపురం ఆలయం వద్ద మొక్కలు నాటి రైతులకు ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

ఘనంగా కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి- వెదురుకుప్పం: వెదురుకుప్పంలోని డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులు చేసిన సమష్టి కృషిని అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన, సామూహిక చైతన్యం పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఏసి భరణి నాథ్‌రెడ్డి విద్యార్థులకు, అధ్యాపక అధ్యాపకేతర బృందానికి అల్పాహారం విందు ఏర్పాటు చేశారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో నష్టం

ప్రజాశక్తి- విజయపురం (నగరి) : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లుతుందని ఎంపీపీ భార్గవి భాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గురువారం బుగ్గ అగ్రహారం గ్రామంలో సర్పంచ్ రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేదని అన్నారు.చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేంత వరకు కలిసికట్టుగా పోరాడి మెడికల్ కళాశాలలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. వైస్ ఎంపీపీలు కన్నియప్ప, డిల్లి, నాయకులు కుమారస్వామి, వెంకటరెడ్డి, సత్యరాజ్, హరి, మాబూనిషా, గోకుల్, ధర్మ, శివయ్య, లీలారామ్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

ప్రజాశక్తి- శాంతిపురం: కర్ణాటక రాష్ట్రం సరిహద్దు నుండి రాళ్ళబూదుగూరు మీదుగా ఏడవ మైలు వరకు సుమారు రూ.4.5 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం పనులను గురువారం ప్రారంభించారు. సుమారు 18 సంవత్సరాల క్రితం అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో తారు రోడ్డు నిర్మాణపనులు చేపట్టారు. ఈ రోడ్డు కుప్పం నుండి కె.జి.ఎఫ్‌కు రాళ్ళబూదుగూరు మీదుగా అంతర్ రాష్ట్ర రాకపోకలు ముఖ్య రహదారి ఉండేది. గత కొన్ని సంవత్సరాల తర్వాత క్రమేపి రాకపోకల వల్ల రోడ్డు దెబ్బతింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులు జరగలేదు. నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరగా టిడిపి అధికారం చేపట్టిన తర్వాత కచ్చితంగా నూతన రోడ్డు నిర్మాణం చేపడతామని చంద్రబాబు గతంలో హామీ ఇచ్చారు. దీంతో నూతన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. యూనిట్ ఇంచార్జ్ ఆర్ఎస్.మని మాట్లాడుతూ ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సుమారు 4.5కోట్లతో (కేంపాపురం) కర్ణాటక బార్డర్ నుండి రాళ్ళబూదుగూరు మీదుగా ఏడవ మైలు వరకు రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారని ఇవే కాకుండా కూటమి ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

పొదుపు చేయండి..

బ్రాంచ్ చీఫ్ మేనేజర్

ప్రజాశక్తి- వెదురుకుప్పం: సహకార సంఘాలు, ఆత్మనిర్భర్ భారత్ సాధించడంలో ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడతాయని చవటకుంట పిఎసిఎస్ అధ్యక్షులు బి.సుధాకర్‌రెడ్డి అన్నారు. 14వ తేదీ నుంచి సహకార 72వ వారోత్సవాలు ప్రారంభమవుతాయని సందర్భాన్ని పురస్కరించుకొని చిత్తూరు డిసిసిబి వారు సరికొత్తగా 'సహకార రికరింగ్ డిపాజిట్ స్కీమ్' విడుదల చేశారని తెలిపారు. సాధారణ ఆర్‌డి లాగా ఒకే మొత్తంలో నెలనెల పొదుపు చేయవలసిన అవసరం లేకుండా వంద రూపాయలతో ప్రారంభించి ప్రతినెలా ఎంతైనా పొదుపు చేయవచ్చు అని తెలిపారు.

గృహాల మంజూరుకు సర్వే

ప్రజాశక్తి- శాంతిపురం: మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు పీఎంఏవై గ్రామీణ క్రింద పక్కా గృహాలు మంజూరు చేయుటకు సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఏపిఆర్.కుమార్ తెలిపారు. గురువారం అనికిర గ్రామపంచాయతీలో ఎంపిడిఓ సర్వే పరిశీలించి అర్హులైన వారిని ఇంటి స్థల ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు, రేషన్ కార్డు అన్నీ సిద్ధంగా ఉంచుకొని సర్వే చేస్తున్న సిబ్బందికి అందించినట్లయితే పక్కా గృహాలు మంజూరు చేయుటకు వీలుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వనిత, సచివాలయ సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కుప్పంలో అట్టహాసంగా టిడిపి శ్రేణుల ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి- కుప్పం: తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని, కష్టకాలంలో పార్టీ జెండా పట్టిన ఏ ఒక్కరిని విస్మరించం వదులుకోమని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఇటీవల పార్టీ పరంగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పదవులు పొందిన టిడిపి నేతల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం గురువారం కుప్పంలో అట్టహాసంగా జరిగింది. కుప్పం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు కుప్పం చెరువు కట్ట వద్ద నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌనివారి శ్రీనివాసులు టిడిపి నేతలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు ఎంతగానో కృషి చేస్తున్నారని కుప్పం అభివృద్ధిలో టిడిపి శ్రేణులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కుప్పంలో లక్ష మెజార్టీ లక్ష్యం అంటూ టిడిపి ముందుకు సాగిందని అది 2029లో నెరవేరుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయిలో పార్టీ క్యాడర్ను మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ శ్రేణుల మధ్య ఏవైనా మనస్పర్థలు సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100శాతం కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా టిడిపి శ్రేణులు ముందుకు సాగాలని, కుప్పం విజయం ఈసారి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని పార్టీ శ్రేణులకు సూచించారు.



ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

టిడిపి శ్రేణుల ప్రమాణ స్వీకారోత్సవం

టిడిపిలో ఇటీవల వివిధ పదవులు పొందిన నేతల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. కుప్పం మున్సిపల్ పార్టీ అధ్యక్షులుగా కాణిపాకం వెంకటేష్, కుప్పం రూరల్ మండల అధ్యక్షులుగా రాజగోపాల్, గుడిపల్లి మండల అధ్యక్షుడుగా సుబ్రహ్మణ్యం, శాంతిపురం మండల అధ్యక్షులుగా ఉదయ్ కుమార్, రామకుప్పం మండల అధ్యక్షులుగా వెంకటరమణ ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు వివిధ పదవులు పొందిన టిడిపి శ్రేణులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆర్టిసి వైస్ చైర్మన్ పిఎస్ మునియత్నం, పికెఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో చైర్మన్ ప్రతాప్, ఏఎంసీ చైర్మన్ రాజు, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు రాజ్ కుమార్, రాష్ట్ర నేత చంద్రశేఖర్ గోపీనాథ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యేంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రధాన కార్యదర్శిగా వి.సురేష్

ప్రజాశక్తి- గుడిపల్లి: తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా వి.సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పార్టీ కార్యాలయం ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సురేష్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్.మునిరత్నం, బిఆర్‌డి ఉడా చైర్మన్ సురేష్‌కు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి పనిచేస్తానని, అందరి సహాయ సహకారాలు తీసుకుంటానని తెలిపారు.

తెలుగు యువత అధ్యక్షులుగా బాలు

ప్రజాశక్తి- గుడిపల్లి: మండల తెలుగు యువత అధ్యక్షులుగా బాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం పార్టీ కార్యాలయం ఆవరణలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్.మునిరత్నం, బిఆర్‌డి ఉడా చైర్మన్ సురేష్‌కు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

నేడు యూరియా పంపిణీ

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రం సోమల రైతు సేవా కేంద్రం వద్ద నేడు 14వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు పంచాయతీ పరిధిలోని రైతులకు యూరియా పంపిణీ జరుగుతుందని, అవసరమైన వారు తమ వెంట పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సకాలంలో రావాలని వ్యవసాయ శాఖ సిబ్బంది తెలిపారు. ఒక రైతుకు ఒక యూరియా మూట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని రైతులు అధికారులతో సహకరించి యూరియా పొందాలని తెలిపారు.

తెలుగు యువత అధ్యక్షులుగా కనకరాజు

ప్రజాశక్తి- కుప్పం: తెలుగు యువత కుప్పం మండల అధ్యక్షులుగా చెక్కునత్తం పంచాయతీ కూసురుకు చెందిన కనకరాజు నియమితులయ్యారు. టిడిపిలో యువనేతగా చురుగ్గా పనిచేస్తున్న కనకరాజు నియామకం పట్ల టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనపై నమ్మకంతో కుప్పం మండల యువత అధ్యక్షుడిగా నియమించినందుకు పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా కనకరాజు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): తెలుగుదేశం పార్టీలో నూతనంగా పదవులు పొందిన వారంతా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ పిలుపునిచ్చారు. గురువారం కాణిపాకం క్రాస్ సీడీఎం కల్యాణమండపంలో పూతలపట్టు నియోజకవర్గం పరిధిలోని ఐరాల, పూతలపట్టు, తవణంపల్లి, బంగారుపాళ్యం, యాదమరి మండల, క్లస్టర్, యూనిట్, బూత్, మండల, గ్రామ కమిటీ అనుబంధ సంఘాల కార్యవర్గాల ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నియమించబడిన సభ్యుల చేత పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని, పార్టీ అభ్యున్నతి కోసం పనిచేస్తామని ఎమ్మెల్యే ప్రమాణం చేయించారు. కాణిపాకం ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మనీ నాయుడు, జయ ప్రకాష్ నాయుడు, జయ చంద్ర నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ధరణి ప్రకాష్, ఐరాల అధ్యక్షులు హరిబాబు నాయుడు, తవణంపల్లి అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, పూతలపట్టు అధ్యక్షులు దొరబాబు, యాదమరి మండలం అధ్యక్షులు మొరార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి రబ్బి, పిఏసిఎస్ చైర్మన్ చిత్రా నాయుడు, పూతలపట్టు అసెంబ్లీ క్లస్టర్ ఇంచార్జ్ లత, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ నాయుడు, అధికార ప్రతినిధి వల్లేరామర్నాథ నాయుడు, వాణిజ్య విభాగ కార్యదర్శి విజయేంద్ర యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సతీష్, యాదమరి టిడిపి యువ నాయకులు నిత్య, బండి వాళ్ళ ఊరు కృష్ణమూర్తి, బీసీ సెల్ అధ్యక్షులు గోపి గౌడ్, వడ్డెర సంఘం అధ్యక్షులు రవీంద్ర రాజు, క్లస్టర్ ఇంచార్జ్ హిమగిరి చిట్టి, యువత అధ్యక్షులు గుణశేఖర్, మొదలియార్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ నాగరాజు, ధరణి, మనోజ్, రాజేంద్ర నాయుడు, వేణు, రుద్రయ్య మహబూబ్ బాషా పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే మురళీ మోహన్

టీడీపీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

పలమనేరులో..

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు పట్టణంలో గురువారం తెలుగుదేశం పార్టీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక మదనపల్లి రోడ్డులోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఆర్‌సిబి.కుట్టి, ప్రధాన కార్యదర్శిగా గిరిబాబు, ఉపాధ్యక్షులుగా రూపేష్ తమ కార్యవర్గంతో ప్రమాణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని రాయల్ మహల్‌లో టిడిపి నేతల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల టిడిపి అధ్యక్షుడిగా కిషోర్ గౌడ్, కార్యదర్శిగా సుబ్రహ్మణ్యంశెట్టి ప్రమాణ స్వీకారం చేశారు. ముస్లిం మైనార్టీ అధ్యక్షులుగా అమీర్ బాష, మహిళా అధ్యక్షురాలిగా రెడ్డమ్మను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పలమనేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆలకుప్పం రాజన్న, సింగల్ విండో చైర్మన్ నాగరాజు, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ భూనచంద్ర గౌడ్, మండల యూత్ ప్రెసిడెంట్ రాజేష్, రమేష్ రెడ్డి, గోవింద్ స్వామి, రమేష్ పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లిలో..

మొదలియారు కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం



ప్రజాశక్తి- విజయపురం (నగరి): నగరి మున్సిపాలిటీ పరిధిలోని రాష్ట్ర మొదలియా కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన ముత్తయ్యను గురువారం రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ చినబాబు సన్మానించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికందరికీ ఏదో ఓ రూపంలో పదవుల గాని ఇతర పదవులు అందించడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. నగరి పట్టణ టిడిపి అధ్యక్షులు గుణశేఖర్, కార్యదదర్శి ఎన్.శ్రీనివాసన్ పాల్గొన్నారు.

బెల్లకోగిలలో గ్రామసభ

ప్రజాశక్తి- శాంతిపురం: ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు శాంతిపురం మండలంలోని 35 గ్రామాలలోని సుమారు 151 ఎకరాల గ్రామ కంఠం భూములలో నివాసం ఉంటున్న 7485 మందికి భూ-హక్కు యాజమాన్య పత్రాలు జారీ చేయుటకు చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో ఎ.పి.ఆర్.కుమార్ తెలిపారు. అనికెర గ్రామపంచాయతీలోని బెల్లకోగిల సామిత్వ గ్రామంలో గ్రామ కంఠం భూముల నివాసితులలో ఏర్పాటు చేయబడిన గ్రామసభలో ఎంపీడీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో సుమారు 151 ఎకరాల్లో గ్రామకంఠం భూములలో స్థిరనివాసం ఏర్పరుచుకుని అనేక సంవత్సరాలుగా జీవిస్తున్నటువంటి వారికి వారు అనుభవిస్తున్నటువంటి స్థలాలను సర్వే చేసి రికార్డులను పరిశీలించి, గ్రామసభల ద్వారా ప్రజల సమక్షంలో అర్హులను నిర్ధారించి వారికి ప్రభుత్వం ద్వారా భూ-హక్కు యాజమాన్య పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే సర్వే, డి-మార్కేషన్ పూర్తి అయిన గ్రామసభలు జరుగుతున్నాయని, సదరు గ్రామసభలు ఈనెల 22నాటికి పూర్తవుతుందని కనుక ప్రజలు అందుబాటులో వుండి ఏవైనా అభ్యంతరాలుంటే అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వనిత, సర్పంచ్ మునెమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆవలకొండలో ఉచిత మెడికల్ క్యాంపు

62 మందికి వైద్యసేవలు

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం పంచాయతీ ఆవలకొండ గ్రామంలో డాక్టర్లు ప్రవీణ్, మౌనిక ఆదేశాలతో ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. గురువారం గ్రామంలోని ఉర్దూ పాఠశాల ఆవరణంలో ఈ ఉచిత వైద్య శిబిర కేంద్రాన్ని ఏర్పాటు చేసి 62 మంది స్థానికులకు రక్త పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తాగునీటిని కాంచి తాగాలి, వేడిగా ఆహారం తీసుకోవాని చూసించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, గ్రామకమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్, బూత్ కన్వీనర్ మెహదీ అల్లి, టిడిపి నాయకులు అతేహర్ అలీ, వాయిద్, జక్కి అబ్బాస్, ఏఎన్ఎంలు గంగ, కామాక్షి, ఆశా వర్కర్లు ఫర్విన్, ఫాతిమా పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం డాక్టర్ హేమశ్రీ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు పూర్తి అయిన వారికి బిపి, షుగర్ పరీక్షలతోపాటు బాడీ మాస్ ఇండెక్స్ బిలో 18 కంటే తక్కువ ఉన్నవాళ్లను గుర్తించి ఎక్రే తీయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆర్కేబీవీ.పేట గ్రామపంచాయతీ 165మందికి పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ధనంజయ వర్మ, టిడివి నాయకులు హేమంత్ రెడ్డి పాల్గొన్నారు. సాయి శంకర్ రెడ్డి, సోమశేఖర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా విధులు నిర్వహించారు.

ఎండీఎస్ జాగ్రత్తలు పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం

ప్రజాశక్తి- బంగారుపాలెం: మధ్యాహ్న భోజన నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంతం తెలిపారు. గురువారం మండలంలోని తుంబకుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహకులతో సిఆర్‌పి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ భోజనం తయారు చేసేటప్పుడు పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను శుభ్రం చేసి భోజనాన్ని సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారమే భోజనం తయారు చేయాలని రుచిలో నాణ్యత పాటించాలని, ఉన్నతాధికారులు పర్యవేక్షణ జరిగినప్పుడు తప్పులను గుర్తిస్తారని తద్వారా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. పాఠశాలకు వాచ్మెన్ నియమించారని పాఠశాలల్లోనే ఉండాలని పాఠశాలలో అసంఘటిత కార్యక్రమాలు జరపకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు.

పేదరికాన్ని జయించిన బహుముఖ ప్రజ్ఞాశాలి

- **రోగుల గుండె చప్పుడు.. పశుపోషణ తెలిసిన వైద్యుడు**
- **పలు రంగాల్లో ఉపాధి కల్పిస్తున్న డాక్టర్ ఆర్‌కె.రావ్**

ప్రజాశక్తి- వీకోట

కష్టం విలువ తెలిసి.. పేదరికం జయించి.. స్వశక్తితో అంచలంచెలుగా ఎదుగుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారు డాక్టర్ ఆర్‌కె.రావ్. ఆయన వైద్యసేవతో పాటు పశు పోషణపై మక్కువతో రెస్టారెంట్ నిర్మాణంతో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. ఆయన గురించి ఆయన మాటల్లోనే.. మాది నెల్లూరు జిల్లాలోని మారుమూల ప్రాంతమైన అన్నవరం గ్రామం. నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నేను ప్రభుత్వబడుల్లో ప్రాథమిక విద్యను అభ్యసించాను. ఎంబీబీఎస్, పీజీ పూర్తి చేసిన వెంటనే కుప్పం మెడికల్ కళాశాలలో డాక్టర్‌గా నా వైద్యవృత్తిని ప్రారంభించాను. అలాగే కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నారాయణ హృదయాలయ హాస్పిటల్‌లోనూ రోగులకు వైద్యసేవలను అందించాను.

ఆర్‌కె హాస్పిటల్ ప్రస్థానం..

మారుమూల ప్రాంతమైన వీకోట పరిసర ప్రాంత పేదలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ఆర్ కె హాస్పిటల్‌ను ప్రారంభించాను. తక్కువ కాలంలో గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే ఎంతోమంది ప్రాణాలు కాపాడి మంచి వైద్యుడిగా ప్రజల మన్ననలు పొందాను. ప్రపంచాన్ని వనికించిన కరోనా మహమ్మారి విజృంభించిన సమయాలలో కూడా ఎంతో ధైర్యంతో రోగులకు వైద్యసేవలు అందిస్తూ వారిలో మనోధైర్యాన్ని కల్పించి మెరుగైన వైద్యసేవలు అందించడం జరిగింది. నా సతీమణి డాక్టర్ శాలిని కూడా వైద్యురాలు కావడంతో ఆసుపత్రి అభివృద్ధిలో తాను కూడా వెన్నుదన్నుగా నిలిచి అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తోంది. వైద్యవిద్యను అభ్యసించిన ఎంతోమంది నిరుద్యోగులకు ఆర్‌కె ఆసుపత్రిలో ఉపాధిని కల్పిస్తున్నాం.

వ్యాపార రంగం వైపు అడుగులు

కష్టపడాలన్న తపనతో పాటు నలుగురికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కుప్పంలో రెస్టారెంట్ ప్రారంభించాను, దీనికి అనుసంధానంగా నివాస సముదాయాలకు కూడా నిర్మించి ప్రజలకు చేరువయ్యాం. ప్రస్తుతం యువత ఉన్నత చదువులు చదివి ఉపాధి కల్పన కోసం ప్రభుత్వం వైపు ఎదురు చూడకుండా చుట్టూ ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను స్వయంగా పెంపొందించుకోవాలని చెబుతూనే ఉన్నాం. రాబోవు కాలంలో మారుమూల ప్రాంతంలోని పేద విద్యార్థులకు నాణ్యమైన కార్పొరేట్ విద్యను అందించాలన్న ఉద్దేశంతో కార్పొరేట్ పాఠశాల స్థాపనే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

పశుపోషణతో యువతకు ఉపాధి

వైద్యరంగంలో ఎంతో బిజీగా ఉన్నా కూడా పశుపోషణపై ఉన్న మక్కువతో పాడి పరిశ్రమను స్థాపించి దాదాపు 100కు పైగా పశువులను పోషిస్తున్నాం. ప్రజలకు స్వచ్ఛమైన, నాణ్యమైన పాలను అందించాలన్న లక్ష్యంతో ప్రతిరోజు దాదాపు 500 లీటర్ల పాలు ఉత్పత్తి చేస్తున్నాం. వీటితోపాటు పశువులను వర్గీకరించి లేగ దూడలు, పాలిచ్చే ఆవులకు, బర్రెలకు వేరువేరుగా షెడ్డు నిర్మించి పశు సంపదను స్వయంగా అభివృద్ధి చేస్తున్నారు. దీనితో పెట్టుబడులు తగ్గించుకుని స్వయంగా పశుసంపదను పెంపొందించుపోవడం ద్వారా నాణ్యమైన పశుసంపద అభివృద్ధి చెందుతుంది. దీనితో పెట్టుబడులు తగ్గించుకోవడంతో పాటు పలువురికి ఉపాధి కల్పిస్తూ, సంపదను సృష్టించుకుంటూ, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

వ్యవసాయ రంగంలోనూ ముందడుగు

వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన అనుభవంతో సొంతంగా వ్యవసాయ పొలాలు కొనుగోలు చేసి స్వయంగా సేంద్రియ వ్యవసాయాన్ని సాగు చేయిస్తున్నాను. పశు వులకు అవసరమైన పచ్చి గడ్డిని పొలాల్లో పెంచుకుంటూ ఖర్చులను తగ్గించుకుంటూ పశువుల పోషణలో లాభాలు ఆర్జిస్తున్నాం. దీనితోపాటు పశువుల వ్యర్థాలతో సేంద్రియ వ్యవసాయం ద్వారా రసాయన ఎరువులు వాడకుండా పంటలు సాగు చేస్తున్నాం. అధికంగా లభించే పేడ ద్వారా భూసారాన్ని పరిరక్షిస్తూ ప్రజాఆరోగ్యాన్ని కాపాడేందుకు దోహదపడుతు, వ్యవసాయ పనులలో పదుల సంఖ్యలో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ముందుకెళ్తున్నాం..

NOTICE INVITING QUOTATIONS

Kuppam Area Development Authority (KADA) invites quotations from interested and eligible agencies for cleaning and maintenance services of the NTR Integrated Office Complex, Kuppam.

The scope of work includes:

1. Cleaning of all offices located on the Ground and First Floors Cellar
2. Maintenance of washrooms, toilets, and dustbins throughout the complex

Interested candidates/agencies are requested to submit their quotations to **projectdirectorkada@gmail.com** within 7 days from the date of publication of this notice.

For further details, please contact the KADA Office, Kuppam.

– Project Director,
Kuppam Area Development Authority (KADA), Kuppam, Chittoor District.

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) :: PUNGANUR
O.S.No. 50/2010

వాదులు : షేక్ అమీరాబీ(Died) మరియు ఇద్దరు
ప్రతివాదులు : షేక్ హఫీజా బీ (Died) మరియు 64 మంది

58 వ ప్రతివాదికి దావా సమను

D 58. K. రియాజ్ S/o Late K. అహమ్మద్ షరీఫ్ సంజంపేట విలేజ్ అండ్ పోస్టు, సోమల మండలం, చిత్తూరు జిల్లా.

పై తెలిపిన దావాలో మీ తండ్రిగారైన 25వ ప్రతివాది అహమ్మద్ షరీఫ్ మరణానంతరం మిమ్ములను వారసునిగా చేర్చివున్నారు. సదరు దావాలో మీరు కోర్టు నందు హాజరు అగుటకు పలుమార్లు సమన్లు జారి చేసినను తీసుకొనక కాలహరణం చేయుచున్నందున శ్రీకోర్టువారు ఈ పత్రికాముఖంగా దావా సమన్ను జారీ చేయుటకు ఆదేశించివున్నారు. పై తెలిపిన దావాలో మీ యొక్క హాజరుకుగాను 18-11-2025 తేది పగలు 10.30గంIIలకు పై కోర్టులో వాయిదా వున్నది. మీరు పై వాయిదాకు హాజరుకానంతట పైన పేర్కొన్న దావా మీ పరోక్షములో తీర్మానించబడును.

(By order of Court)
ఇట్లు
సి.మల్లికార్జున రెడ్డి, B.Sc., LL.B.,
పి.రామక్రిష్ణ, M.A., LL.B.,
న్యాయవాదులు, బైపాస్ రోడ్డు, పుంగనూరు.
9440752067

IN THE COURT OF 1ST ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.S.No.733 of 2022

Between:
M.Murugesh, S/o late M.Mogilalah, , R/at D.No.22-878/1B, Police Colony, Kongareddipalli,Chittoor Town & District. .....Plaintiff
And
K.Surendra Reddy & one another ...Defendants

SUIT SUMMONS TO 1ST DEFENDANT

D1) K.Surendra Reddy
S/o K.Lakshmana Reddy,
R/at D.No.22-682/2, Sambaiahkandriga, Chittoor Town & District

Please take notice that the above suit **O.S.No.733 of 2022** filed against you and same is posted to your appearance om **14-11-2025.** Hence you are directed to appear before the above court on 14.11.2025 at about 10.30 A.M either in person or through your advocate and file your objections if any, failing which the matter will be decided against you as exparte.

Sd/- **D.KANNAIAH REDDY**
Advocate for the Plaintiff

IN THE COURT OF THE CIVIL JUDGE (Jr.Div.,) :: PALAMANER
O.S.No. 108 of 2024

Between:
Canara Bank (Syndicate Bank) Rep., by its Branch Manager, V.Kota ...PLAINTIFF
And:
1. L.S.Thoufeeq Ali
2. S.Naseer Ahmed ... DEFENDANTS

NOTICE TO THE DEFENDANTS

1) L.S.Thoufeeq Ali, S/o late.L.Sattar Khan, R/at D.No.3-1034, School Street, V.Kota Town & Mandal.
2) S.Naseer Ahmed, S.Nazeer Ahmed, R/at Banglacheruvu Village, V.Kota (P) & Mandal.

Please take notice the Plaintiff has filed the above case against you, for realization of the suit amount. The above said matter stands posted to 04-12-2025 for your appearance. Please be present before the said court at 10.30 A.M. either in person or through an advocate and file your objections if any, failing compliance the said matter will be decided as set-exparte in your absence.

Place: Palamaner
Date: 04-12-2025

B. Kuppa Raju, B.Sc, B.L.,
B. Girish, B.Com, B.L.,
Advocates, Palamaner-517408